# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 27 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | బుధవారం 19 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 27 19-03-2025 Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-







అసెంబ్లీలో అరకు కాఫీ

## స్టాల్ ప్రారంభం...

మిగతా 3 లో..

చంద్రబాబు, పవన్ మధ్య సరదా క్షణాలు

# నేడు ఢిల్లీకి చంద్రబాబు, పవన్!

- రాజధాని ఢిల్లీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు
- సాయంత్రం 4.30కు విజయవాడ నుంచి ఢిల్లీ పర్యటనకు సీఎం
- ఉదయం 10.30 గంటలకు అసెంబ్లీకి సీఎం


అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**నేడు దేశ రాజధాని ఢిల్లీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సాయంత్రం 4.30కు విజయవాడ నుంచి ఢిల్లీ పర్యటనకు బయల్దేరనున్నారు. సాయంత్రం 6.30కి సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. రాత్రి 7 గంటలకు ఢిల్లీలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుడి రిసెప్షన్‌కు హాజరవుతారు. ఈరోజు రాత్రికి ఇద్దరు ఢిల్లీలోనే బస చేస్తారు.**

బుధవారం ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. అమరావతి పునఃప్రారంభానికి ప్రధానిని సీఎం ఆహ్వానించనున్నారు. రాజధాని

- తరువాయి 2లో..





## అంతరిక్షం నుండి తిరిగివస్తున్న సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ

**అంతరిక్షంలో తొమ్మిది నెలలు గడిపిన సునీతా విలియమ్స్**

**ఎట్టకేలకు భూమికి తిరిగివస్తున్న వైనం**

**భారత ప్రజల హృదయాలలో సునీతా విలియమ్స్ స్థానం ప్రత్యేకమన్న మోదీ**

**ఆమె ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు లేఖలో వెల్లడి**

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ 9 నెలల తర్వాత భూమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు

- తరువాయి 2లో..

# ప్రారంభం అయిన ఎమ్మెల్యే క్రీడా పోటీలు

## ఏపీలో ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలు - మూడు రోజుల పాటు ఉత్సాహభరిత ఆటలు




ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మూడు రోజుల పాటు జరుగనున్నాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ వంటి పలు క్రీడలు ఇందులో ఉంటాయి. ఈ పోటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీఎం చంద్రబాబు విజేతలకు బహుమతులు అందజేస్తారు. క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ పోటీల ఉద్దేశ్యం.

**క్రీడా పోటీలను ప్రారంభించిన స్పీకర్, మంత్రులు**


ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, రాష్ట్ర మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్ ఈ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ ప్రజాప్రతినిధుల క్రీడా పటిమను ప్రదర్శించే గొప్ప అవకాశంగా మారనుంది.

- తరువాయి 2లో..

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మిస్ యూనివర్స్ విక్టోరియా



వివరాలు 3లో..



## సీఐడీ కస్టడీకి పోసాని కోర్టు అనుమతి

- మిగతా 2లో..

వివరాలు 2లో..

## అమరావతిలో బ్రిక్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్: నారా లోకేష్



## త్వరలో వాట్సాప్ ఈ-గవర్నెన్స్ సేవలు

### వాట్సాప్ ఈ-గవర్నెన్స్‌పై నారా లోకేశ్ కీలక ప్రకటన

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు అనేక కొత్త విధానాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా వాట్సాప్ ఈ-గవర్నెన్స్ ద్వారా పౌరసేవలను వేగంగా, తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవ ద్వారా సర్టిఫికెట్లు, పన్ను చెల్లింపులు, ఆరోగ్య, విద్య, సంక్షేమ పథకాల వివరాలు వంటి 200 రకాల సేవలను ప్రజలు తమ మొబైల్ ద్వారా పొందగలుగుతున్నారు. మార్చి నెలాఖరుకు 300 సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపై ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఎక్కడి నుంచైనా ఈ సేవలను సులభంగా పొందేందుకు అవకాశం కల్పించామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

**200 పౌరసేవల ద్వారా ప్రజలకు లబ్ధి**

వాట్సాప్ ఈ-గవర్నెన్స్ ద్వారా 200 రకాల పౌరసేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యంగా, వివిధ ధృవపత్రాల జారీ, పన్ను చెల్లింపులు, ఆరోగ్య సేవలు, విద్యా సంబంధిత సమాచారంతో పాటు సంక్షేమ పథకాల వివరాలను సులభతరం చేశామని చెప్పారు.
ఈ విధానం ద్వారా ప్రజలు ఇంటి వద్ద

- తరువాయి 2లో..



## వైవీ సుబ్బారెడ్డి తల్లికి జగన్ నివాళి

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆమె 85 సంవత్సరాల వయస్సులో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఒంగోలులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆమె మృతితో వైవీ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. పిచ్చమ్మ భౌతికకాయాన్ని బాపట్ల జిల్లా మేదరమెట్లలోని సుబ్బారెడ్డి నివాసానికి తీసుకెళ్లారు. అక్కడ కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, శ్రేణులు అంతిమ దర్శనం చేసుకున్నారు. ఆమె మృతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అనేక మంది ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

**జగన్ నివాళి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం మేదరమెట్లలోని వైవీ సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లి పిచ్చమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. జగన్‌తో పాటు ఆయన తల్లి వైఎస్ విజయమ్మ కూడా కుటుంబాన్ని పరామర్శించారు.

- తరువాయి 2లో..



## నేడు బిల్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (బుదవారం) మధ్యాహ్నం ఢిల్లీలో సమావేశం కానున్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించనుంది. ఈ అంశాలపై ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాలు చేసుకోనున్నట్లు సమాచారం. కాగా మంగళవారం సాయంత్రం సీఎం చంద్రబాబు అమరావతి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్తారు.

**రేపు బిల్ గేట్స్‌తో సీఎం**

**కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం**

బిల్?గేట్స్?తో భేటీ అనంతరం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారు. 20న అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. అదేరోజు రాత్రికి అమరావతి నుంచి తిరుమల వెళ్తారు. 21న ముఖ్యమంత్రి తిరుమలలో కుటుంబ సభ్యులతో కలిసి

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## భస్మాసుర హస్తంగా... ట్రంప్!

సమస్యలను పరిష్కరించగలిగే అధికారం కలిగినవారే కొత్త సమస్యలను, సవాళ్లను కొనితెస్తే ఎలా ఉంటుంది? అచ్చు డోనాల్డ్ ట్రంప్ వ్యవహారంలా ఉండదూ! 'అమెరికా ఫస్ట్' నినాదంతో ఎన్నికలలో మళ్లీ గెలిచి 47వ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన ట్రంప్ పట్ట పగ్గాలు లేనివిధంగా తీసుకుంటున్న నిర్ణయాలతో అంతర్జాతీయ సమాజం ఆర్థికంగా అల్లకల్లోలంగా మారుతున్నది. ట్రంప్ దేశాధ్యక్షుడు అయిన వెంటనే అమెరికాకు సంబంధించి పలు రక్షణాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అమెరికా పౌరసత్వంపై ఆంక్షలు, విదేశాలకు అందించే సహాయ నిధులలో కోత, అక్రమ వలసదారులపై వేటు, అమెరికన్ ప్రభుత్వ ఉద్యోగుల కుదింపునకు, దుబారా నివారణకు ఎలాన్ మస్క్ నేతృత్వంలో 'డోజ్' ఏర్పాటు తదితర నిర్ణయాలకు చాలావరకు సానుకూల స్పందన వచ్చింది.

కానీ వివిధ దేశాలతో జరిపే ఎగుమతులు, దిగుమతులలో సమాన స్థాయిలో సుంకాలు విధిస్తామనీ, టారిఫ్‌ల విషయంలో ఎవ్వరికీ మినహాయింపులు ఉండవనీ తెగేసి చెప్పడంతో అంతర్జాతీయ వాణి జ్యంలో అనిశ్చితి ఏర్పడింది. 'తమ్ముడు తమ్ముడే పేకాట పేకాటే' అనే ఓ ముతక సామెతను గుర్తు తెచ్చే విధంగా ట్రంప్ ఒకవైపు భారత ప్రధాని నరేంద్ర మోదీ, భారత దేశ ప్రజల పట్ల తనకు ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయని చెబుతూనే భారత్ నుంచి దిగుమ తయ్యే సరుకులపై అధిక సుంకాలు వేస్తామని తేల్చేశారు.పరస్పర సుంకాల విధానం అంటే, ఏదైనా ఒక దేశం అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులపై ఎంత మొత్తాన్నైతే దిగుమతి సుంకంగా విధిస్తుందో, అమెరికా కూడా సదరు దేశ ఉత్పత్తులపై అంతే సుంకం విధిస్తుందంటూ ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించేశారు. కెనడా, మెక్సికోల నుంచి దిగుమతి చేసుకొనే ఉత్పత్తులపై 25%బీ చైనా ఉత్పత్తులపై 10% సుంకం విధిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. అలాగే, భారత్ వద్ద చాలా సంపద ఉందనీ, అమె రికా నుంచి దిగుమతి చేసుకునే కార్లపై భారత్ 100 శాతం సుంకాలు విధిస్తోంది కనుక... ఆ మేరకు మేమూ సిద్ధమేనంటూ ట్రంప్ సాక్షాత్తూ మోదీ సమక్షంలోనే కుండబద్దలు కొట్టారు.

**సుంకాలకు శ్రీకారం చుట్టింది అమెరికాయే!**

ప్రపంచం మొత్తం ఓ అంతర్జాతీయ గ్రామంగా మారాలనీ, స్వేచ్ఛా ప్రపంచ వాణిజ్యం వల్ల అన్ని దేశాలూ లాభపడతాయంటూ తొలుత విదేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై 1929 నుంచి ఆంక్షలు విధించడం మొదలుపెట్టింది అమెరికాయే. దాంతో, అంత ర్జాతీయ వాణిజ్యంలో క్రమంగా అన్ని దేశాలూ పాల్గొనడం మొదలైంది.

వాణిజ్య సుంకాలకు సంబంధించి అంతర్జాతీయ నిబంధనలు ఏర్పరచడం తప్పనిసరి అని అన్ని దేశాలూ అంగీకారానికొచ్చిన నేపథ్యంలోనే 1948లో 'గాట్' (జనరల్ అగ్రిమెంట్ ఫర్ ట్రేడ్ అండ్ టారిఫ్) ఒప్పందం మొదలైంది. దాంతో 'అంతర్జాతీయ స్వేచ్ఛా వాణిజ్య సమాజం' ఆవిర్భవించింది.

1994లో 117 దేశాలు గాట్ ఒప్పందంపై సంతకాలు చేశాయి. అందులో భారత్ కూడా ఉంది. 'వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్' (ప్రపంచ వాణిజ్య సంస్థ)లోని సభ్య దేశాల నడుమ వాణిజ్య ఒప్పందాలు జరగడంబీ సుంకాల విధింపునకు సంబంధించి పలు దఫాలు చర్చలు జరిగి ఆయా దేశాలపై విధించిన ఆంక్షల విషయంలో సడలింపులు చోటు చేసుకొన్నాయి. భారతీయ జౌళి ఉత్పత్తుల దిగు మతులపై అప్పటివరకు ఉన్న ఆంక్షల్ని చాలా దేశాలు ఎత్తి వేశాయి. ఇదంతా చరిత్ర!

**ఎవరికినష్టం?**

'అమెరికన్లను రక్షించేందుకు ఈ సుంకాలు అవసరం' అనిట్రంప్ తన నిర్ణయాలను సమర్థించుకొంటున్నారు. పైగా, దీనికోసం అమెరికా అధ్యక్షుడిగా తనకున్న అసాధారణ అధికారాలను ఉపయో గించుకొని 'అంతర్జాతీయ ఆత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈ ఈపీఏ)ను ఉపయోగించుకొంటున్నారు. దీనివల్ల అమెరికా న్యాయ స్థానాలు జోక్యం చేసుకోవడానికీ, ట్రంప్ నిర్ణయాలను సమీక్షించ డానికీ అవకాశం లేకుండా పోయింది. ప్రజల స్పందన ఎలా ఉన్నా, అమెరికా దేశీయ స్టాక్ మార్కెట్లు మాత్రం తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. రోజుల వ్యవధిలోనే లక్షల డాలర్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. చమురు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. చౌకగా లభించే శ్రామిక శక్తి దూరమైంది. ఈ విపరిమా ణాలతో అమెరికా ద్రవ్యోల్బణ రేటు ప్రస్తుతం ఉన్న 2.9 శాతం నుంచి 3.3 శాతానికి చేరుకొంటుందని అక్కడి ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే.. అమెరికాలోని భారతీ యులు కూడా ఆ మేరకు నష్టపోతారు. ట్రంప్ దూకుడును నియంత్రించే శక్తి ఎవరికి ఉంది? రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధంపై బైడెన్ అనుసరించిన వైఖరికి భిన్నంగా ట్రంప్ రష్యాకు అనుకూలంగా మారిపోవడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ అనివార్యంగా ట్రంప్‌ను సమర్థిస్తున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా సభ్య దేశాలుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించడానికి ఒక దశలో డాలరు చెల్లింపుల వ్యవస్థ నుంచి వైదొలగాలని భావించినప్పటికీ మారిన పరిస్థితుల నేపథ్యంలో ఆ ప్రతిపాదనను విరమించుకొనే అవకాశం ఉంది.'అమెరికా హితం ప్రపంచ హితం, అమెరికా శోకం ప్రపంచ విషాదం' అనే ఓ వ్యంగ్య నానుడి ఉంది. అంటే అమెరికా ఏది చేసినా ప్రపంచానికి మంచి చేస్తుంది కనుక అన్ని దేశాలూ గొర్రెల్లా తలలు ఊపాల్సిందే. కానీ ట్రంప్ తీసుకొంటున్న సమాన టారిఫ్ నిర్ణయాలు ప్రపంచ వాణిజ్యాన్ని చావుదెబ్బ తీసే పరిస్థితులు కనిపిస్తున్న నేప థ్యంలో మిగతా దేశాలు ఏ విధంగా స్పందిస్తాయన్నది ఆసక్తికరం.

భారత రైతాంగానికి రక్షణ అవసరం

నిజానికి, అభివృద్ధిలో వెనుకబడిన దేశాలు తమ దేశీయ ఉత్పత్తులను రక్షించుకోవడానికి అధిక సుంకాలు విధించడం సహజం. ఉదాహరణకు మన దేశంలోకి ఇబ్బడిముబ్బడిగా వచ్చిపడే వ్యవసాయ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించనట్లయితే... దేశ రైతాంగానికి పండించే పంటలకు కనీస మద్దతు ధరలు లభించక వారి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఒకవేళ భారత ప్రభుత్వం కనుక ట్రంప్ హెచ్చరికలకు తలొగ్గి, అమెరికా వ్యవసాయ దిగుమతులపై ప్రస్తుతం విధిస్తున్న సుంకాలను తగ్గించినట్లయితే... భారతీయ మార్కెట్లను అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులు ముంచెత్తుతాయి. ఫలితంగా భారతీయ రైతాంగం మరింతగా కష్టాల ఊబిలోకి కూరుకుపోతుంది. కాగా, అమెరికాకు భారత్ చేస్తున్న ఎగుమతులలో వస్త్రాలు, ఔషధాలు, ఐటీ ఆధారిత సేవలు, అల్యూమినియం, ఉక్కు, ఇంకా కొన్ని రకాల వ్యవసాయ ఉత్పతులు ప్రధానంగా ఉన్నాయి. వీటిపై అమెరికా అధిక సుంకాలు వేస్తే మన దేశంలోని పరిశ్రమలు నష్ట పోతాయి. నష్టాన్ని నివారించాలంటే కొత్త మార్కెట్లను అన్వేషించాలి. అది ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పని కాదు. అందువల్ల... దేశ పారిశ్రామిక రంగాన్ని 'ట్రంప్' సవాళ్ల నుంచి రక్షించుకోవడం కేంద్ర ప్రభుత్వానికి తలకు మించిన భారమే. ట్రంప్ ఏకపక్షంగా పెంచిన సుంకాలపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో)కు ఫిర్యాదు చేసింది. భారత్ కూడా అమెరికా మీద ఒత్తిడి తేవడానికీ, తన ప్రయోజనాలను కాపాడుకోవడానికీ దృఢంగా వ్యవహరించాలి.

# అమరావతిలో బ్రిక్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్: నారా లోకేష్

**ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్, విదేశీ విశ్వవిద్యాలయాలకు ప్రోత్సాహం!**
**అమరావతిలో బిట్స్, డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటు**
**విశాఖలో ఏఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ**
**విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న మంత్రి లోకేశ్**

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో ఉన్నత విద్యను విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు ప్రైవేట్ మరియు విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా నిర్ణయించింది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ శాసనసభలో ప్రవేశపెట్టిన "ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు %-% 2025" ద్వారా ఈ విధానం స్పష్టమైంది. ఈ నూతన చట్టం ద్వారా దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన బిట్స్ (%దీxూ%), యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఐఐటీ మద్రాసు, టాటా గ్రూప్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల సహకారంతో అమరావతిలో డీప్ టెక్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ ప్రణాళికలు - చర్యలు**

అమరావతిలో బిట్స్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి 70 ఎకరాల భూమిని కేటాయించింది. విశాఖపట్నంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యూనివర్సిటీ, అమరావతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. కనిగిరిలో ట్రిపుల్ ఐటీ మరియు ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధి అంశాలను పరిశీలిస్తోంది. విదేశీ వర్సిటీలను ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు. ప్రైవేట్ యూనివర్సిటీలకు భూములు, ఆర్థిక సబ్సిడీలు, ఇతర మద్దతు చర్యలు. విద్యార్థులకు ప్రయోజనాలు రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాలకు వెళ్లకుండా ప్రపంచస్థాయి విద్యను స్థానికంగానే అందుబాటులోకి తేవడం అధునాతన కోర్సులు, పరిశోధనల కోసం విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు కార్పొరేట్ సంస్థలతో కోలాబరేషన్ ద్వారా కొత్త పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలురాయలసీమ, ప్రకాశం జిల్లాలకు ప్రత్యేకంగా విద్యా ప్రాజెక్టుల ప్రోత్సాహం ప్రైవేట్ యూనివర్సిటీల ప్రాముఖ్యత గతంలో 2016లో ప్రైవేట్ యూనివర్సిటీల చట్టం తెచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు మరోసారి సవరణల ద్వారా నూతన మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది. ప్రపంచంలో టాప్ 100 గ్లోబల్ వర్సిటీలతో జాయింట్ డిగ్రీలు కలిగిన గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీ స్థాపనకు ప్రోత్సాహం. విద్యా నాణ్యత పెంపు కోసం యూజీసీ నిబంధనల ప్రకారం మార్పులు. శాసనసభలో సభ్యుల అభిప్రాయాలు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ %-% రాష్ట్రంలోకి విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించే విషయంలో పూర్తి స్థాయిలో పరిశీలన అవసరం. బుచ్చయ్యచౌదరి %-% లక్షలాది మంది విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానికంగానే మెరుగైన వర్సిటీలు అందుబాటులోకి రావాలి. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి %-% కనిగిరిలో ట్రిపుల్ ఐటీ పునరుద్ధరణ, ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధి అవసరం. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం విద్యా అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. దేశంలోనే అత్యుత్తమ ప్రైవేట్, విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. విద్యా వ్యవస్థను ఆధునీకరించేందుకు యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఐఐటీ మద్రాస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. అమరావతి, విశాఖపట్నం సహా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వర్సిటీలను అభివృద్ధి చేయనుంది. విద్యా రంగంలో ప్రగతిని వేగవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# సీఐడీ కస్టడీకి పోసాని

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సినీ నటుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత పోసాని కృష్ణమురళిని తమ కస్టడీకి అనుమతించాలన్న సీఐడీ పోలీసుల విజ్ఞప్తిని గుంటూరు సివిల్ కోర్టు ఆమోదించింది. సోమవారం కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, మంగళవారం సీఐడీ అధికారులు గుంటూరు జిల్లా జైలుకు వెళ్లి పోసానిని తమ అదుపులోకి తీసుకున్నారు. ముందుగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, సీఐడీ కార్యాలయానికి తరలించారు. పోసాని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు, మార్ఫింగ్ చిత్రాలను మీడియా ముందుకు తెచ్చారని ఆరోపణలున్నాయి. దీనిపై టీడీపీ, జనసేన నేతలు ఫిర్యాదు చేయడంతో, సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. విచారణ నిమిత్తం ఆయనను కస్టడీలోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. తదుపరి విచారణలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**పోసానిపై కేసు నమోదు ఎలా జరిగింది?**

తాజా కేసు విచారణలో భాగంగా, పోసాని కృష్ణమురళి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా, మార్ఫింగ్ చేసిన ఫొటోలను ప్రెస్ మీటింగ్‌లో ప్రదర్శించినట్లు సాక్ష్యాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలపై టీడీపీ, జనసేన నేతలు తీవ్రంగా మండిపడి, ఆయనపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అధికారులు పోసానిపై కేసు నమోదు చేశారు.

**సీఐడీ కస్టడీ ఎందుకు?**

సినీ నటుడు, వైసీపీ మాజీ నేత పోసాని కృష్ణమురళిపై నమోదైన కేసులో అతడిని మరింతగా విచారించాల్సిన అవసరం ఉందని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, పోసానిని కస్టడీకి ఇవ్వాలని గుంటూరు సివిల్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు సీఐడీ అభ్యర్థనను పరిశీలించి, సోమవారం అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు మంగళవారం సీఐడీ అధికారులు పోసానిని తమ కస్టడీలోకి తీసుకున్నారు. తొలుత వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, విచారణ కోసం తమ కార్యాలయానికి తరలించారు. ఈ కేసులో పోసాని పాత్రపై మరింత స్పష్టత రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

**కోర్టు ఉత్తర్వుల తర్వాత పరిణామాలు**

కోర్టు అనుమతి అనంతరం, మంగళవారం ఉదయం సీఐడీ అధికారులు గుంటూరు జిల్లా జైలుకు చేరుకుని, పోసానిని తమ అదుపులోకి తీసుకున్నారు. ముందుగా గుంటూరు జీజీహెచ్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, విచారణ కోసం కార్యాలయానికి తరలించారు.

**పోసాని అనుచిత వ్యాఖ్యలు %-% వివాదానికి కేంద్రబిందువు**

పోసాని తన రాజకీయ భవిష్యత్తును వైసీపీలో కొనసాగిస్తూనే, టీడీపీ, జనసేన నేతలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వచ్చారు. ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు దూషణలకు దారి తీసే విధంగా ఉన్నాయని, మార్ఫింగ్ చిత్రాల ప్రదర్శనతో రాజకీయంగా ప్రతిపక్ష పార్టీలకు నష్టం కలిగించేందుకు ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి.

# ప్రారంభం అయిన ఎమ్మెల్యే క్రీడా పోటీలు

## ఏపీలో ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలు - మూడు రోజుల పాటు

### ఉత్సాహభరిత ఆటలు

**సంస్థాపన, ఏర్పాట్లపై సమీక్ష**

రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు ఈ క్రీడా పోటీల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పోటీలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విపరీతమైన ఆసక్తి కనబర్చారు. మొత్తం 70% మంది ఎమ్మెల్యేలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

**విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతులు**

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అయితే, రేపు లేదా ఎల్లుండి వారు ఈ పోటీలకు హాజరయ్యే అవకాశం ఉంది. ముగింపు వేడుకలో సీఎం చంద్రబాబు విజేతలకు బహుమతులు అందజేస్తారు.

**13 రకాల క్రీడలు %-% మేజర్ స్పోర్ట్స్ ఈవెంట్**

ఈ క్రీడా పోటీల్లో మొత్తం 13 రకాల క్రీడలు నిర్వహించనున్నారు. వాటిలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, త్రోబాల్, టెన్నికాయిట్ వంటి క్రీడలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అలాగే, అథ్లెటిక్స్ విభాగంలో పలు ఈవెంట్లు నిర్వహిస్తారు.

**పాల్గొంటున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

ఈ పోటీల్లో పాల్గొనే ప్రజాప్రతినిధుల సంఖ్య కూడా అధికంగా ఉంది. మొత్తం 175 మంది ఎమ్మెల్యేలలో 140 మంది ఈ పోటీల్లో పాల్గొంటుండగా, 58 మంది ఎమ్మెల్సీల్లో 13 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇది క్రీడలపై ప్రజాప్రతినిధుల ఉత్సాహాన్ని తెలియజేస్తోంది.

**క్రీడల ద్వారా ఐక్యత, ఆరోగ్యంపై దృష్టి**

ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందించదగిన పరిణామం. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంగా కాకుండా మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. అంతేకాకుండా, స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ఈవెంట్లు దోహదపడతాయి.

# నేడు ఢిల్లీకి చంద్రబాబు, పవన్!

నిధులతో పాటు పలు అంశాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించనున్నారు. బుధవారం రాత్రి తిరిగి సీఎం, డిప్యూటీ సీఎం అమరావతి చేరుకోనున్నారు. ఇక ఏపీ శాసనసభ 13వ రోజు సమావేశాలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో కాలువల ఆక్రమణలు, ప్రైవేట్ పాఠశాలలో భద్రత చర్యలు, బుడమేరు ఆక్రమణ, సూపర్ సిక్స్ పథకాలు.. తదితర అంశాలపై శాసనసభలో ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ఉదయం 10.30 గంటలకు సీఎం చంద్రబాబు అసెంబ్లీకి రానున్నారు. ఉదయం 10.30 నుంచి 02.30 వరకు అసెంబ్లీ సమావేశాల్లో సీఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 వరకు సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3.30 నుంచి 4 వరకు మైనింగ్ విభాగంపై సమీక్ష నిర్వహించనున్నారు. ఆపై ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు.

# అంతరిక్షం నుండి తిరిగివస్తున్న సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ

సునీతా విలియమ్స్‌కు లేఖ రాశారు. మీరు భారతీయుల హృదయాల్లో నిలిచి ఉన్నారని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సుమారు తొమ్మిది నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉన్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున గం.3.27 నిమిషాలకు వారు భూమి పైకి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. మీరు వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ మా హృదయాలకు దగ్గరగానే ఉన్నారని పేర్కొన్నారు. భారత ప్రజలు మీరు ఆరోగ్యంగా ఉండాలని, ఈ మిషన్‌లో మీరు విజయం సాధించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మీరు తిరిగి వచ్చిన తర్వాత భారత్ లో పర్యటిస్తారని ఆశిస్తున్నాం అని మోదీ లేఖలో తెలిపారు.

# త్వరలో వాట్సాప్ ఈ-గవర్నెన్స్ సేవలు

నుంచే ప్రభుత్వ సేవలను పొందగలిగేలా వ్యవస్థను రూపొందించామని ఆయన పేర్కొన్నారు.

**మార్చి నాటికి 300 సేవలు - లోకేశ్ లక్ష్యం**

ఈ-గవర్నెన్స్ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రస్తుతం 200 పౌరసేవలు అందుబాటులో ఉండగా, మార్చి నెలాఖరుకు 300 సేవలు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, వేగంగా అందించేందుకు ఈ-గవర్నెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలు సులభంగా సేవలు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**చంద్రబాబు హయాంలోనే ఈ-సేవలు ప్రారంభం**

గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో పౌరసేవలను డిజిటల్‌గా మార్చి, ప్రజలకు వేగవంతమైన సేవలను అందించారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ-గవర్నెన్స్ వ్యవస్థను మరింత అభివృద్ధి చేసి, మరిన్ని సేవలను ప్రజలకు చేరువ చేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సేవలను సులభతరం చేయడం ద్వారా ప్రజల సమయాన్ని ఆదా చేయడంతో పాటు పారదర్శకతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

**యువగళం పాదయాత్ర ప్రభావం**

తాను గతేడాది చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యలను దగ్గరగా చూడగలిగానని, వాటి పరిష్కారానికి ఈ-గవర్నెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా, పారదర్శకంగా అందించడంలో ఈ-గవర్నెన్స్ వ్యవస్థ కీలకంగా నిలుస్తుందని, టెక్నాలజీ సహాయంతో ప్రజాసేవలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

**పౌరసేవల వేగవంతమైన అందుబాటు**

గతంలో ప్రభుత్వ సేవలను పొందేందుకు ప్రజలు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వచ్చేది. అనేక అవాంతరాలు, అవినీతి సమస్యలు ఎదుర్కొనాల్సి వచ్చేది. అయితే, వాట్సాప్ ఈ-గవర్నెన్స్ ప్రవేశపెట్టిన తర్వాత ప్రజలు ఇళ్లలోనే ఉండి అవసరమైన పౌరసేవలను పొందగలుగుతున్నారు. సమయం, శ్రమ ఆదా అవుతోంది.ద్వారా సేవలు అందించడం వల్ల ప్రజల సమయాన్ని ఆదా చేయగలుగుతున్నామని ఆయన వివరించారు.

# వైవీ సుబ్బారెడ్డి తల్లికి జగన్ నివాళి

జగన్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జగన్, పిచ్చమ్మ కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. మాతృవియోగాన్ని తట్టుకోగలరని భరోసా ఇచ్చారు. కుటుంబసభ్యులను ధైర్యపరిచారు. వైవీ సుబ్బారెడ్డితో జగన్ వ్యక్తిగతంగా మంచి అనుబంధం కలిగి ఉన్న సంగతి తెలిసిందే. పిచ్చమ్మ మరణం ఆయనకు కూడా బాధ కలిగించింది. పిచ్చమ్మ మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు సంతాపం ప్రకటించారు. పార్టీ నేతలు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, మినిస్టర్ రోజా, శనిభాగవాన్ తదితరులు పిచ్చమ్మ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పిచ్చమ్మ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం గ్రామంలోనే నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులతో పాటు జగన్ కూడా అంతిమ క్రియల్లో పాల్గొననున్నారు. వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆమెకు నివాళులర్పించేందుకు అక్కడికి చేరుకుంటున్నారు. పిచ్చమ్మ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు.

# నేడు బిల్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు భేటీ

శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. 21న కుటుంబ సమేతంగా మనుమడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకుంటారు.

**రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన**

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ కానున్నారు. రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు ప్రధాని మోడీని సీఎం ఆహ్వానించనున్నారు. పెండింగ్ నిధులు విడుదల చేయాలని ఆర్థికమంత్రి నిర్మలాను కోరనున్నారు. అనంతరం ఢిల్లీలో ఓ వివాహ వేడుకలో సీఎం పాల్గొననున్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com


అమలాపురం
మార్చి 19,
బుధవారం 2025



### యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని

# దర్శించుకున్న మిస్ యూనివర్స్ విక్టోరియా









(తెలుగురాష్ట్రం డెస్క్)

మిస్ యూనివర్స్ విక్టోరియా హెల్విగ్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయ విశిష్ఠతను తెలుసుకున్న విక్టోరియా, ఆలయ సందర్శన అనిర్వచనీయమని అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మిస్ యూనివర్స్ విక్టోరియా హెల్విగ్ దర్శించుకున్నారు. మిస్ యూనివర్స్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందించారు. యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కర్ రావు ఆమెకు సంబంధించిన దర్శనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం అనంతరం ఆమెకు శ్రీవారి ఫొటో, ప్రసాదాన్ని అందించారు. యాదగిరిగుట్ట ఆలయ విశిష్ఠతను, ఆలయ సంప్రదాయం సహా పలు వివరాలను విక్టోరియా అడిగి తెలుసుకున్నారు. ఈవో భాస్కర్ రావు ఆలయ విశిష్ఠతను మిస్ యూనివర్స్‌కు వివరించారు. అఖండ దీపారాధన చేసిన విక్టోరియా హెల్విగ్, ఆ తర్వాత మాట్లాడుతూ, ఆలయ సందర్శన అనిర్వచనీయమని పేర్కొన్నారు.

# వైష్ణోదేవి ఆలయంలో భద్రతా వైఫల్యం...

### తుపాకీతో లోపలికి ప్రవేశించిన మహిళ



జమ్మూలోని ప్రఖ్యాత వైష్ణోదేవి ఆలయంలో భద్రతా వైఫల్యం వెలుగుచూసింది. ఓ మహిళ తనిఖీలు నిర్వహించే భద్రతా సిబ్బంది కళ్లుగప్పి తుపాకీతో ఆలయంలోకి ప్రవేశించింది. ఈ నెల 15న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇక మహిళ వద్ద ఆయుధాన్ని గుర్తించిన అధికారులు వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమె వద్ద నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. సదరు మహిళను ఢిల్లీ పీఎస్‌లో పనిచేస్తున్న జ్యోతి గుప్తాగా పోలీసులు గుర్తించారు. గడువు ముగిసిన లైసెన్స్ డ్ తుపాకీని ఆమె ఆలయంలోకి తీసుకువచ్చారని, మహిళపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఆలయానికి వచ్చే భక్తులను ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఆయుధంతో ఆమె ఆలయంలోకి ప్రవేశించేవరకు భద్రతా సిబ్బంది ఎవరూ దానిని గుర్తించకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

# మార్చి 25, 30న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల, మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మార్చి 25, 30న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టిటిడి అధికారులు తెలిపారు. మార్చి 25న శ్రీవారి కోయిల్ అల్వార్ తిరుమంజనం, మార్చి 30 ఉగాదిన శ్రీవారి ఆస్థానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించింది. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే శ్రీవారి ఆలయంలో నిర్వహించే అష్టదళ పాదపద్మారాధన సేవ సైతం రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం వీఐపీ భక్తులు తిరుమల శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.

### కృష్ణా నదీ ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి..

# కేంద్రం నోటిఫికేషన్‌పై సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ, మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఢిల్లీ: కృష్ణా నదీ ప్రాజెక్టుల అంశంపై తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అభరు ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్లు దాఖలైన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని కూడా ఆదేశించింది. కృష్ణా నది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తెలంగాణ అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.









# అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం...

### చంద్రబాబు, పవన్ మధ్య సరదా క్షణాలు

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని, సరదాగా గడిపారు. అరకు కాఫీకి విస్తృత ప్రాచుర్యం కల్పించేందుకు చంద్రబాబు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోంది. ఇప్పటికే పార్లమెంటులో అరకు కాఫీ కేఫ్ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. తాజాగా, ఏపీ అసెంబ్లీ ఆవరణలోనూ అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఇవాళ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య సరదా క్షణాలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబు స్వయంగా కాఫీ కప్ అందించగా... పవన్ చిరునవ్వుతో స్వీకరించారు. చంద్రబాబు తదితరులు ఈ స్టాల్ లో ఉంచిన పలు అరకు కాఫీ ఉత్పత్తులను కూడా ఆసక్తిగా పరిశీలించారు.

### నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా

# తిరుమలకు చంద్రబాబు కుటుంబం

**మార్చి 21న నారా దేవాన్ష్ పుట్టినరోజు**

**మార్చి 20న తిరుమలకు చంద్రబాబు కుటుంబం**

**అన్నప్రసాదం ఒక్కరోజు ఖర్చు రూ.44 లక్షలు విరాళంగా ఇవ్వనున్న వైనం**

అమరావతి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఏపీ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ మార్చి 21వ తేదీన పుట్టినరోజు జరుపుకోనున్నాడు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు కుటుంబం ఎప్పట్లాగానే తిరుమలలో దేవాన్ష్ జన్మదినం జరుపనుంది. దీనిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అప్ డేట్ ఇచ్చారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు కుటుంబం ఈ నెల 20న తిరుమల రానుందని వెల్లడించారు. ఈ నెల 21న దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు, నారా లోకేశ్ ఇతర కుటుంబ సభ్యులు శ్రీవారిని దర్శించుకోనున్నారు. దర్శనానంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డించనున్నారు. మార్చి 21వ తేదీన ఒక్కరోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలను చంద్రబాబు కుటుంబం శ్రీ వెంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు విరాళం ఇవ్వనున్నట్టు వెల్లడించారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

బుధవారం 19 మార్చి 2025

# బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాలకు
# అనుగుణంగా రుణాల కల్పన జరగాలి

అమలాపురం, మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నాలుగవ త్రైమాస్కానికి సంబంధించి జిల్లా సంప్ర దింపు లు కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావే శాలు సంయు క్తంగా నిర్వహించారు 2024- 25 సంవత్సరా నికి జిల్లా వార్షిక ను ప్రణాళిక ఆమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాదన పురోగతిపై సమీ క్షించారు. ప్రాథమిక రంగ సెక్టార్ వ్యవసాయ రంగం ఆధారంగా ఉన్న కోనసీ మ జిల్లా ఆర్థిక ప్రగతికి ప్రజల సంక్షేమానికి బ్యాంకర్ల భాగ స్వా మ్యం ఎంతైనా అవస రమని జిల్లా కలెక్టర్ తెలి పారు. కౌలు రైతులకు పంట రు ణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. 10 కోట్ల లోపు నిర్మాణ వ్య యంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందిం చేందుకు యోచన చేయాలని ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లించడం జరుగు తుంద న్నారు. విదేశాలకు ఉద్యో గరీత్యా వెళ్లే వారికి అన్ని ప్రామాణిక అనుమ తులను ఇప్పించడం జరుగుతుందని విదేశాలకు వెళ్లే నిరుద్యోగ యువత కు ప్రాథమిక దశలో ఖర్చుల నిమిత్తం కనీసం 3,4,లక్షలు ఖర్చవుతుందని, ఈ యొక్క ఖర్చును రుణంగా ఇప్పించేందుకు బ్యాంకులు యోచన చేయాలని ఆయన సూచించారు. విదేశాల్లో స్థిరపడిన అనంతరం త రుణాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు ప్రాధా న్యత రంగాలకు ఎక్కువగా నిధులు కేటాయిస్తూ బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పదకాలను సఫలీ కృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చే యాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 20 24 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబం ధించి 94.53 % లక్ష్యాన్ని సాధించినట్లు ఎం ఎస్ ఎం ఈ నిర్దేశిత లక్ష్యసాధనలో 103. 91 శాతం సాధిం చినట్లు తెలిపారు ప్రాధాన్యతా రంగానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలలో 97. 63 శాతాన్ని సాధించిన ట్లు తెలిపారు. మొత్తం నిర్దేశితే లక్ష్యాలలో 99. 69 శాత%శీ% రుణ






లక్ష్యాల ను సాధిం చినట్లు తెలిపారు. వివిధ పథకాల కింద ప్రతిపా దించిన యూనిట్లకు సభ్యుల అనుమతితో ఆమోదించారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారత పరిశ్రమ స్థాపనకై ఇతోధి కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనో పాదులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించా లన్నారు తీర ప్రాంత ఆవా సాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్యఘర్ యూనిట్ యుపిఎస్తో ఏర్పాటు చేసేందుకు నాబార్డ్ ద్వారా ఏర్పాటుకు ప్రతిపాదించాలని సూచించారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశిం చారు రుణ లక్ష్యాలను చేరుకొనేందుకు బ్యాంకర్లు జిల్లా అధికారులు, సమ న్వయంతో వ్యవహరిం చాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్స హించడంలో భాగస్వా ములు కావాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాది కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రదానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిది, ఏపీ టిడ్కో పీఎంఎవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షించారు. బ్యాంకింగ్ రంగ సేవల ద్వారా ఆర్థిక చేయూత అన్ని రంగా లకు అందిం చాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధిం చిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధుల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా ప్రాథమిక రంగ సెక్టార్ ఆర్థిక ప్రగతికి ఇతోదికంగా సహాయపడా లన్నారు. బ్యాంకర్లు సమర్థ వంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు.. అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలని సూచించారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించా లని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచిం చారు. ఎం ఎస్ ఎం ఈ రుణాలను కేంద్రం సుల భతరం చేసిందని జీవన నాణ్యత పెంచ డానికి దేశ ఆర్థిక అభి వృద్ధికి వెన్నె ముకైన ఎం ఎస్ ఎం ఈ లు మరిన్ని నెలకొల్పితే ఉపాధి, వ్యాపార అవకాశాలు సృష్టించి ఆర్థిక అభివృ ద్ధికి చేయూతనిస్తాయ న్నారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపి తో రూ పొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్త కాన్ని ఆవిష్కరించా రు తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎ ల్ఆర్సి సమావేశం కు సంబంధిం చిన గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి కేశవ వర్మ, డి ఆర్ డి ఏ పి డి శివశంకర ప్రసాద్ వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు, సిడ్బి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైసిపీ అన్ని రంగాలను నిర్వీర్యం చేసింది..
### పాలూరి సత్యానందం



సఖినేటిపల్లి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సఖినేటిపల్లిలోని ఇందుకూరి సుబ్బరాజు ఇంటి వద్ద మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు సురేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశం లో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మండల ఇంచార్జ్ పాలూరి సత్యానందం మాట్లాడుతూ మండలంలో పూర్తిస్థాయిలో 60 బూత్ కమిటీలు నిర్మాణం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేస్తుందని ఆయన అన్నారు. పార్టీ యొక్క వ్యతిరేకంగా విధానాలకు పాల్పడుతూ పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది, ఎమ్మెల్సీగా సోము వీర్రాజు నియమితులు అవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేసింది, పార్టీ కార్యాలయానికి రెండు సెంట్లు భూమిని వితరణ చేసిన చంపాటి శివరామకృష్ణంరాజుని అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస నగేష్, రాష్ట్ర డ్రైనేజీషియన్ కన్వీనర్ చంపాటి శివరామకృష్ణంరాజు, నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు, పట్టపు సూర్యప్రకాశరావు, ఇందుకూరి సుబ్బరాజు, మండల ప్రధాన కార్యదర్శులు బోనం నాయుడు, పోతురాజు నాగరాజు, బల్ల సత్యనారాయణ, కొనతం శ్రీనివాసరావు, నంబూరి వెంకటేశ్వరరావు, రావూరి బాబ్జి, నరసింహ స్వామి, పడాల శ్రీనివాసరావు ఎనుముల సుబ్బారావు, ఉద్దరాజు రామకృష్ణంరాజు, కటికిరెడ్డి శ్రీనివాసరావు, ఎనుముల గణపతి తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరం గ్రామంలో పొలం బడి కార్యక్రమం



సఖినేటిపల్లి మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మండలం లోని రామేశ్వరం గ్రామంలో వ్యవసాయ,ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వరి పొలాలను సందర్శించి వరి పంటపై ఆశించు అగ్గి తెగులు, పొడ తెగులు, మెడ విరుపు తెగులు, పచ్చ దోమ నివారణపై చర్యలను మండల వ్యవసాయ అధికారి పీవి నరసింహారావు రైతులకు తెలియచేసారు.సిబ్బంది డి. శ్రీనివాసు,జె మీనాక్షి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకి శుభాకాంక్షలు తెలిపిన గారపాటి చౌదరి


ఏలూరు మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రాష్ట్ర శాసనమండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ను విజయవాడలోని ఆయన నివాసంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మంగళవారం కలిసి సోము వీర్రాజు కు పూలబొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతతో నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాల పాటు జాతీయ వాద ఆలోచనలతో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి సోము వీర్రాజు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రెండోసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగిందని గారపాటి చౌదరి అన్నారు.

## ఆధునిక సాంకేతితంగా తయారైన జియో టెక్ష్టైల్స్ మేటర్ వాడాలి

అమలాపురం, మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెంట్రల్ డెల్టాలో భౌగోళిక పరిస్థి తులు భూ స్థితిగ తులను దృష్టిలో ఉంచు కొని రహదారుల నిర్మా ణం, ఏటిగట్లు వంట కాలువలు గట్లు, మురు గు కాలువలు గట్లు క్రిందికి జారిపోకుండా ఉండి బలోపే తానికై కొబ్బరి పీచుతో తయా రుచేసిన జియో టాక్స్ టైల్స్ మ్యాట్లతో ఆధునిక సాంకేతికతను జోడించి పది కాలాల పాటు మన్నికతో నిలి చేలా నిర్మించేందుకు విధివి ధానాలను రూపొం దించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగ ళవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ విభాగాల ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారులు కాలువలు ఏటి గట్లు డ్రైనేజ్ గట్లు బలోపేతానికి అవసర మైన సాంకేతికతను గూర్చి చర్చించారు. ఇ ప్పటికే వివిధ రహదా రులు వాటి తిరిగే ఓవ న్లొసి ధాన్యం లారీ వంటి భారీ వాహనాల రద్దీకి అను గుణంగా ప్రామాణిక ధరలకు (ssr) అదనంగా సాంకేతిక పరంగా ఖర్చు లను జోడిస్తూ కిలోమీటర్ కు అయ్యే ఖర్చులను ఇంజనీర్లు గణించడం జరిగిందని వీటి ఆధా రంగా వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి మంజూరయ్యే రోడ్ల నిర్మాణాలలో అధునాతన సాంకేతిక తను ఖర్చును జోడిస్తూ రోడ్ల నిర్మాణాలకు ప్రతి పాదించాలని ఇంజనీర్లను ఆదేశించారు రహదా రులు బలోపేతానికి కొబ్బరి ముడి సరుకు ఆధారంగా తయారయ్యే జియో టాక్స్ టైల్స్ జియో సింథ టిక్, బీటీ మెటీరి యల్ వెట్ మిక్స్ తదితర లేయర్లతో రహదారులు మన్నికను పెంచాలని అదే విధంగా ఏటి గట్లు కాలువ గట్లు మురుగు కాలువల గట్లపై ఉన్న రోడ్ల బలోపేతానికి గట్లు బలోపేతానికి (ssr) ప్రామాణిక ధరలకు అదనంగా సాంకేతికత ఖర్చును జోడించి సుదీర్ఘ కాలం పాటు మన్నిక ఉండేలా ప్రతిపాదన సిద్ధం చేయా లని డ్రైనేజీ జల వనరుల ఇంజనీర్లను ఆదేశించారు. అదేవిధం గా మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హా మీ మెటీరియల్ గ్రాంటు తో నిర్మించే రోడ్లకు ఈ యొక్క జియో టెక్ష్టైల్స్ జియో సింథటిక్ సాంకేతి కతను జోడించేలా ప్రతి పాదించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమం లోడ్వామా పథక సంచాలకులు ఎస్ మధుసూదన్, ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్ ఆర్ అండ్ బి ఎస్ ఇ, బి రాము, డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం వివి కిషోర్, పంచాయతీరాజ్ డి ఈ మన్యం రాంబాబు తదితరులు పాల్గొన్నా రు.,

## బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్లో నిధుల కేటాయింపుపై హర్షం

భీమవరం, మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం నిధుల కేటాయింపుపై భీమవరం బ్రాహ్మణ ప్రతినిధులు హర్షం ప్రకటించారు. మంగళవారం భీమవరంలో జరిగిన సమావేశంలో బ్రాహ్మణులు టీడీపి సాధికారిత సమితి జిల్లా కన్వీనర్ చెరుకుపల్లి సంతోష్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు బ్రహ్మజ్యోసుల ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ 324 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని, ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు బడ్జెట్ లో కేటాయించడం, ప్రతి దేవాలయాల్లో బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానం కల్పించడం ఒక శుభ పరిణామమని అన్నారు. ఎంతోకాలంగా అన్ని రంగాల్లో బ్రాహ్మణులు వెనుకబడి ఉన్నారని, గురువు స్థానాల్లో ఉన్న బ్రాహ్మణులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ముందుకు రావడం బ్రాహ్మణులలో ఒక ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు అడబాల ర్యాలి గ్రామ పర్యటన
### ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు



ఆత్రేయపురం, మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా ర్యాలి గ్రామంలో ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు స్వగృహానికి మర్యాద పూర్వకంగా విచ్చేశారు. వీరికి మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు దుస్సాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాలతో జిల్లాలోని నూతనంగా మండల అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన వారి గృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి సంబంధించి దిశానిర్దేశం చేస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు ఆత్రేయపురం మండలంలో నూతన అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్న యు వెంకటేశ్వరరావు గృహానికి ర్యాలి గ్రామం విచ్చేసామని తెలిపారు. అలానే మండలంలోని 17 గ్రామాలలో ప్రతి బూత్ నందు బిజెపి జెండా రెపరెపలాడాలని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి ముందుకు సాగాలని ఆయన కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాలలో ప్రజలకు వివరించాలని తెలిపారు.

అనంతరం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి స్వామివారి దర్శనం కోసం ఏర్పాటుచేసారు. దర్శనానంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు, ఆలయ ఈవో, అర్చకులు, సిబ్బంది శ్రీ స్వామి వారి శేషవస్త్రం, ఫొటో, చరిత్ర పుస్తకం, శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చీకురుమెల్లి శ్రీనివాసరావు, కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి తాడాల సుబ్రమణ్యం (పండు), రాష్ట్ర కిసాన్ మోర్చసభ్యులు చేకూరి రమేష్ వర్మ, ఓబీసీమోర్చా కార్యవర్గ సభ్యులు గూడవెల్లి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వానపల్లి శేషగిరిరావు, బూత్ కమిటీ అధ్యక్షులు నరుకుల వీరభద్రం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం లో అవేర్నెస్ ఆన్ క్రైమ్ యగనిస్ట్ ఉమెన్.

రావులపాలెం మార్చి 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




మండల కేంద్రం రావులపాలెంలో స్థానిక గవర్నమెంటు డిగ్రీ కళాశాలలో మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ సీఐడీ డాక్టర్ రవిశంకర్ అయ్యర్ ఆదేశాలపై రాజమహేంద్రవరం సీఐడీ పోలిస్ అధికారులు అవేర్నెస్ ఆన్ క్రైమ్ యగనిస్ట్ ఉమెన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐడి ఇన్స్పెక్టర్ జేమ్స్ రత్నప్రసాద్ మాట్లాడుతూ మహిళల భద్రత, వారికున్న హక్కులు, నూతనంగా ఏర్పడిన చట్టాలకోసం వివరించారు. సైబర్ నేరాల నియంత్రణ, వాటిపై అప్రమత్తత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అలానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ యాప్ ముఖ్య ఉద్దేశం ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని కావున ప్రతీ ఒక్క మహిళ, గృహిణిలు విద్యార్థినిలు, బాలికలు వారి యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ నకు డయల్ 112 నెంబరుకు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ ఎస్పీ సీఐడీ వారి ఉత్తర్వుల మేరకు కే ఏ స్వామి ఇన్స్పెక్టర్ సీఐడీ, జేమ్స్ రత్నప్రసాద్ ఇన్స్పెక్టర్ సీఐడీ, బి.వెంకటేశ్వరరావు ఇన్స్పెక్టర్ సీఐడీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సపాల్, సీఐడీ సిబ్బంది, కాలేజి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# పాక్ దురాక్రమణను చిన్న వివాదంగా మార్చేశారు...

## ఐరాసపై కేంద్ర మంత్రి మండిపాటు

**కశ్మీర్ : కశ్మీర్ అంశంపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్య సమితిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. "కశ్మీర్ అంశంపై మేం ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాం. అప్పుడు వారు పాక్ దురాక్రమణను రెండు దేశాల వివాదంగా మార్చేశారు. అందులో పలు పాశ్చాత్య దేశాల పాత్ర ఉంది" అని ఆరోపణలు చేశారు. దాంతో భారత సార్వభౌమత్వాన్ని ప్రపంచం చూసే దృష్టిపై దీని ప్రభావం పడిందని మండిపడ్డారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించేందుకు 10వ 'రైసీనా డైలాగ్' సమావేశం దిల్లీలో జరుగుతోంది. ఇక్కడే మంత్రి స్పందించారు.**



కశ్మీర్ సమస్య విషయంలో తప్పుడు కథనాలు రూపొందించడంలో యూకే, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా, యూఎస్ఏ కారణమని పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాంతో భారత్ ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవడం క్లిష్టతరంగా మారిందన్నారు. అలాగే పాశ్చాత్య దేశాలు అనుసరించే ద్వంద్వ ప్రమాణాలను ఆయన ఎండగట్టారు. ఈసందర్భంగా భారత చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. కశ్మీర్ సమస్యతో పాటు భారత స్వాతంత్ర్య పోరాటం.. అంతర్జాతీయ సంబంధాల విషయంలో తమ విధానాన్ని ప్రభావితం చేసిందన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1940ల్లో ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని భారత్ నిర్ణయించుకుందని ఈసందర్భంగా గుర్తుచేశారు. ప్రపంచ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలనే తమ ఆశయానికి అది నిదర్శనమన్నారు. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢసంకల్పం, ప్రముఖ గ్లోబల్ పవర్‌గా ఎదగాలనే లక్ష్యాన్ని ప్రతిబింబించేలా ఆయన ప్రసంగించారు. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సాన్, అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసీ గబ్బార్డ్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహాతో పాటు 125 దేశాలకు చెందిన 3,500 మంది ప్రతినిధులు రైసీనా డైలాగ్‌లో పాల్గొన్నారు. విదేశీ వ్యవహారాల శాఖతో కలిసి 'అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఓఆర్ఎఫ్) అనే సంస్థ దీనిని నిర్వహిస్తోంది. 'కాలచక్ర- ప్రజలు, శాంతి, భూగోళం' అనే ఇతివృత్తంపై చర్చలు జరగనున్నాయి.

# ప్రజాస్వామ్య దేశం పోలీసు రాజ్యంలా పని చేయకూడదు: సుప్రీంకోర్టు

**దిల్లీ: ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.**



"ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోంది" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

# భారత్ గొప్పతనాన్ని ప్రపంచమంతా చూసింది

### .కుంభమేళా విజయంపై మోదీ

**దిల్లీ: మహాకుంభమేళా విజయం అందరూ కలసికట్టుగా చేసిన కృషికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. ఈసందర్భంగా భారత్ గొప్పతనాన్ని ప్రపంచం మొత్తం చూసిందని అన్నారు. ఈ విజయంపై దేశ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు.**



"ఎర్రకోట నుండి సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ ప్రాముఖ్యతను నేను ప్రధానంగా ప్రస్తావించాను. గతేడాది శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశం మొత్తం ఎలా పులకించిపోయిందో చూశాం. కుంభమేళాలోను అలాంటి ఐక్యతే కనిపించింది. ప్రపంచం మొత్తం భారతదేశ శక్తిసామర్థ్యాలను ఈ రూపంలో చూసింది. మన బలాన్ని అవమానించే వారికి ఈ కార్యక్రమం తగిన సమాధానం ఇచ్చింది. ఇక భారత సంప్రదాయాలను కొత్తతరం గౌరవంతో స్వీకరిస్తోంది" అని మోదీ మాట్లాడారు. ఈ ప్రసంగంపై ప్రశ్నలు వేయడానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి. దాంతో సభ వాయిదా పడింది.

ఇదిలాఉంటే.. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగింది. కోట్లాదిమంది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన తర్వాత మోదీ ఓ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. దేశంలో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసిందని, ఇదే స్ఫూర్తితో, ఇదే ఆత్మవిశ్వాసంతో వికసిత భారత్ దిశగా అడుగులు వేయడానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక వేడుకలో ఏమైనా పొరపాట్లు జరిగితే క్షమించాలని గంగ, యమున, సరస్వతి నదీమ తల్లులతోపాటు ప్రజల్ని కోరారు. తన దృష్టిలో ప్రజలూ దేవుడి ప్రతిరూపాలేనని పేర్కొన్నారు. "ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదు. అమెరికా జనాభా కంటే రెండింతల మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అంచనాలను మించి ప్రజలు తరలివచ్చారు. ఐక్యతతో ఈ మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది" అని అప్పుడు తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేనన్నారు.

# సునీతా విలియమ్స్ తిరుగుప్రయాణం..

### ప్రధాని మోదీ లేఖ



**దిల్లీ: భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. "మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం" అని సునీతకు లేఖ రాశారు.**

ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. "యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగితెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుంది" అని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు (భారత కాలమానం ప్రకారం) పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు.

# స్టార్‌లింక్‌కు భారత్‌లో స్పెక్ట్రమ్ పన్ను?



**దిల్లీ: శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ఎక్స్‌తో దేశీయ అగ్రగామి టెలికాం సంస్థలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో భారత్‌లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే, దీనికి అనుమతులిచ్చేందుకు కేంద్రం కఠిన షరతులు విధించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. తాజాగా 'పన్ను' సవాళ్లు కూడా ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.**

భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు స్పెక్ట్రమ్ పన్ను విధించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఈ పన్ను విధిస్తే దేశంలో శాట్‌కామ్ వెంచర్‌కు సర్వీస్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. దేశీయ నెట్‌వర్క్ ప్రొవైడర్లయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాకు కొన్నేళ్ల క్రితమే ఈ స్పెక్ట్రమ్ పన్నును రద్దు చేసిన సంగతి తెలిసిందే.

దేశంలో స్టార్‌లింక్ సేవల ద్వారా కంపెనీకి వచ్చే సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్)పై దాదాపు 3శాతం స్పెక్ట్రమ్ వినియోగ రుసుము విధించే అంశంపై కేంద్రం యోచిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. " వేలానికి బదులుగా శాటిలైట్ ఆపరేటర్లకు నేరుగా స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తున్నందున.. ఈ వినియోగ ఛార్జీలు వర్తిస్తాయి. అంటే.. టెల్కోలు చెల్లించే 8శాతం లైసెన్సు ఫీజు మాత్రమే కాకుండా.. శాట్‌కామ్ ఆపరేటర్లు స్పెక్ట్రమ్ కోసం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అది ఏజీఆర్‌పై 3శాతం కంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. ఇందుకు సంబంధించిన తుది రేట్లపై చర్చలు జరుగుతున్నాయి" అని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతం ఈ ఛార్జీలు, శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపు కాలవ్యవధి వంటి అంశాలు ట్రాయ్ వద్ద చర్చల దశలో ఉన్నాయి. వీటి అనంతరం స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం ట్రాయ్ తన ప్రతిపాదనలను టెలికాం విభాగానికి పంపుతుంది. అక్కడ పరిశీలన తర్వాత డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌కు పంపిస్తారు. డీసీసీ అనుమతులు పొందిన తర్వాత కేబినెట్ ఆమోదించాల్సి ఉంటుంది.

# రోహిత్ శర్మకు నీతా అంబానీ ఖరీదైన కారు గిఫ్ట్? నిజమెంత?

**దాదాపు పుష్కరకాలం తర్వాత భారత క్రికెట్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. దీంతో అటు క్రికెటర్లలోనూ, ఇటు క్రికెట్ అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సైతం క్రికెటర్లపై ప్రశంసలు కురిపించారు. ఈక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ.. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఖరీదైన బుగాటీ కారును గిఫ్ట్‌గా ఇచ్చారంటూ పోస్టు ఒకటి వైరల్‌గా మారింది. ఇంతకీ ఇందులో నిజమెంత?**



ముంబయి ఇండియన్స్ ఐపీఎల్ జట్టుకు సుదీర్ఘకాలం పాటు రోహిత్‌శర్మ కెప్టెన్‌గా సేవలందించిన సంగతి తెలిసిందే. ఆ జట్టుకు రిలయన్స్ యజమానిగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో ముంబయి ఇండియన్స్ లవర్స్ అనే ఫేస్‌బుక్ పేజీ నుంచి కారు గిఫ్ట్‌కు సంబంధించిన పోస్టు వెలువడింది. ఇది చూసిన వాళ్లంతా నిజమేననుకొని నమ్మి విపరీతంగా షేర్ చేశారు. తర్వాత అది ఫేక్ అని తేలింది. కానీ, సోషల్‌మీడియాలో ఇప్పటికీ ఫేక్ ప్రచారమే విపరీతంగా సర్క్యులేట్ అవుతోంది.

### ఫేక్ అని తేలిందిలా..

రోహిత్ శర్మకు నీతా అంబానీ గిఫ్ట్‌గా ఇస్తున్న చిత్రాలు పూర్తిగా ఏఐతో రూపొందించినవని తేలింది. అదెలాగంటే?

ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించి మెయిన్ స్ట్రీమ్ మీడియాలో ఎక్కడా వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

ఫేస్‌బుక్ పేజీలో రోహిత్, నీతా అంబానీకి సంబంధించిన రెండు చిత్రాలు నిశితంగా గమనిస్తే.. ఎవరైనా ఇట్టే అవి ఫేక్ అని చెప్పొచ్చు.

రెండు చిత్రాల్లో రోహిత్ వేసుకున్న జెర్సీలో తేడా గమనించొచ్చు. ఒక దానిపై డ్రీమ్ 11, ఇంకో దానిపై కేవలం ఇండియా అని మాత్రమే ఉంది.

ఇక నీతా అంబానీ ధరించిన చీరలోనూ చిన్నపాటి తేడా గుర్తించొచ్చు. చీర రంగు ఇంచుమించు ఒకేలా ఉన్నప్పటికీ.. అంచుల్లో రంగు వేర్వేరుగా ఉంది.

రెండు చిత్రాల్లో ఉన్న కారు రంగులు కూడా వేర్వేరుగా ఉన్నాయి.

ఇవికాకుండా సైట్ ఇంజిన్ అనే ఏఐ డిటెక్షన్ టూల్‌లో ఈ చిత్రాన్ని వెరిఫై చేసినప్పుడు 97 శాతం ఏఐ జనరేట్ చేసిన ఇమేజ్ అని ఫలితం ఇచ్చింది.

### ఏఐతో జాగ్రత్త

ఇటీవలకాలంలో ఉచిత ఏఐ జనరేటెడ్ టూల్స్ పెద్దఎత్తున అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రతిఒక్కరూ ఈతరహా ఇమేజ్‌లను కృత్రిమంగా సృష్టించగలుగుతున్నారు. సరదా కోసం జనరేట్ చేసిన ఇలాంటి చిత్రాలు.. నిజమని నమ్మేవాళ్లూ ఉన్నారనడానికి ఇదే తాజా ఉదాహరణ. కాబట్టి సోషల్‌మీడియాలో వచ్చే ప్రతిదాన్నీ విశ్వసించొద్దు. ఏమాత్రం అనుమానం ఉన్నా ధ్రువీకరించుకున్నాకే ఇతరులకు ఫార్వర్డ్ చేయండి.

# అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడు: హర్భజన్ సింగ్



**భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలికినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్న విషయం తెలిసిందే. 43 ఏళ్ల వయసులోనూ అతను ఫిట్‌నెస్‌ను కాపాడకుంటూ ఐపీఎల్ ద్వారా అభిమానులను అలరిస్తున్నాడు. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ ధోనీ ఆడుతున్నాడు. మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇటీవల భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. సీఎస్కే మాజీ సారథితో జరిగిన సంభాషణను తాజాగా హర్భజన్ వివరించాడు.**

### బెంగళూరు బెంగ తీరేనా!

'నేను ధోనీని ఇటీవల మా స్నేహితుడి కుమార్తె వివాహ వేడుకలో కలిశాను. చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడు. 'ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అడిగాను. 'అవును.. ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆడాలనుకుంటున్నాను' అని చెప్పాడు. ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టం. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడు. అతను ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడు. ధోనీ నామమాత్రంగా జట్టు (%జప్ట్రవఅఖుఱ ాబజూవతీ ఖఱఅస్త్ర%)లో కొనసాగడం లేదు. తన బ్యాటింగ్‌తో బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. ఒకట్రెండు నెలలుగా అతను ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ చేస్తాడు. ఈ వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే చివరగా వెళ్లే వ్యక్తి ధోనీయే. అదే అతనికి ఇతరులకు ఉన్న తేడా' అని హర్భజన్ తెలిపాడు. వికెట్‌కీపింగ్‌లోనూ ధోనీని మించినవారిని తాను చూడలేదని భజ్జీ అన్నాడు. ఈ సీజన్‌లో సీఎస్కే తన తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తో ఆడనుంది. మార్చి 23న చెపాక్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

# కేకేఆర్‌కు కెప్టెన్‌గా ఉండటం గర్వకారణం.. ఆ సవాల్‌కు సిద్ధం: అజింక్య రహానె

**ఐపీఎల్ 2025లో కోల్‌కతా నైట్‌రైడర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో టైటిల్ సాధించిన కోల్‌కతా.. గత మెగా వేలంలో శ్రేయస్‌ను రిటైన్ చేసుకోలేదు. రూ.1.50 కోట్లకు దక్కించుకున్న సీనియర్ ఆటగాడు అజింక్య రహానెకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. గతంలో రహానెకు కేకేఆర్ తరఫున ఆడిన అనుభవం ఉంది. తనకు సారథ్య బాధ్యతలు అప్పగించడంపై రహానె సంతోషం వ్యక్తంచేశాడు. కేకేఆర్‌కు కెప్టెన్‌గా ఉండటం తనకు గర్వకారణమని పేర్కొన్నాడు. టైటిల్ నిలబెట్టుకోవడం సవాల్‌తో కూడుకున్నదని, ఆ సవాలుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కేకేఆర్ కెప్టెన్ తెలిపాడు.**



'ఈ అద్భుతమైన ఫ్రాంఛైజీకి కెప్టెన్‌గా ఉండటం నాకు గర్వంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కెప్టెన్సీ అనేది సవాలుతో కూడుకున్నది. మేం గత సీజన్‌లో టైటిల్ సాధించాం. దాన్ని నేనెప్పుడూ సాధారణ విషయంగానే చూస్తా. చంద్రకాంత్ సర్ (హెడ్ కోచ్) ముంబయి కోచ్‌గా ఉన్నప్పుడు కలిసి పనిచేశాం. ఆయన ఎలాంటి పద్ధతులు పాటిస్తాడో నాకు తెలుసు. చాలా క్రమశిక్షణతో, ఫోకస్‌తో ఉంటాడు. ప్రతిఒక్కరి నుంచి ఉత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో ఆయనకు తెలుసు. మా ఆటగాళ్లతో నాకు మంచి కమ్యూనికేషన్ ఉంది. మైదానంలో తమ భావాలను వ్యక్తీకరించడానికి వారికి స్వేచ్ఛనిస్తా. అందరినీ అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తా. మళ్లీ టైటిల్‌ను కాపాడుకోవడం సవాలుతో కూడకున్నదే. కానీ, మళ్లీ విజేతగా నిలిచేలా మేం ఆడతాం. ఈ సీజన్‌లో మేం కచ్చితంగా ఉత్తమంగా రాణిస్తాం' అని రహానె వివరించాడు. ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే ఆరంభ పోరులో కోల్‌కతా, బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

# గుజరాత్ టైటాన్స్‌లో మెజారిటీ వాటా టొరెంట్ సొంతం

ఐపీఎల్ ఫ్రాంఛైజీ గుజరాత్ టైటాన్స్‌లో మెజారిటీ వాటాను టొరెంట్ గ్రూపు సొంతం చేసుకుంది. టైటాన్స్‌లో 67 శాతం వాటాను కొనుగోలు చేసినట్లు టొరెంట్ గ్రూపు సోమవారం ప్రకటించింది. వాటా కొనుగోలు, బదలాయింపులకు సంబంధించి బీసీసీఐతో సహా అన్ని ఆమోదాలు లభించినట్లు పేర్కొంది. సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్‌కు చెందిన ఇరేలియా స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 2021లో గుజరాత్ టైటాన్స్‌ను కొనుగోలు చేసింది. "అన్ని షరతుల్ని నెరవేర్చడంతో కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ లావాదేవీ ప్రకారం సీవీసీ క్యాపిటల్స్ 33 శాతం మైనారిటీ వాటా కలిగి ఉంటుంది" అని టొరెంట్ గ్రూపు పేర్కొంది. అయితే వాటా కొనుగోలుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల గురించి సంస్థ వివరించలేదు.

# పరుగుల 'చిరు'త.. వైభవ్ సూర్యవంశీ!

**ఈ ఐపీఎల్ సీజన్‌లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ జట్టు సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీదే ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. ఐపీఎల్ మెగా వేలంలో ఈ క్రీడాకారుణ్ని రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది.**



ఐపీఎల్ యువ క్రీడాకారుల కారా?నా! ఎంతోమంది యువ క్రికెటర్లను ప్రపంచానికి పరిచయం చేసిన వేదిక. ఈ సీజన్‌లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ టీమ్ సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీద ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. అండర్-19, దేశవాళీ మ్యాచుల్లో ఇప్పటికే తన దూకుడైన బ్యాటింగ్ శైలితో పరుగుల 'చిరు'తగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ మెగా వేలంలో ఈ టీనేజర్‌ను రాజస్థాన్ రాయల్స్ ఏకంగా రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

### క్రికెట్‌లో ఓనమాలు దిద్దించిన నాన్న

వైభవ్ స్వగ్రామం బిహార్‌లోని తాజ్‌పూర్ గ్రామం. తనకు నాలుగేళ్ల వయసున్నప్పుడు తొలిసారి బ్యాట్ పట్టుకున్నాడు. తొమ్మిదేళ్ల వయసు నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. వైభవ్‌కు మొదట క్రికెట్‌లో వాళ్ల నాన్న సంజీవ్ సూర్యవంశీనే ఓనమాలు దిద్దించాడు. కుమారుడి కల నెరవేరడం కోసం తనకున్న పొలాన్ని కూడా అమ్మేశాడు. వైభవ్ కూడా అంకిత భావంతో క్రికెట్‌లో రాణిస్తూ వాళ్ల నాన్న తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకుసాగుతున్నాడు.

### సొగసైన షాట్లు సొంతం!

వైభవ్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటింగ్‌తో పవర్‌ఫుల్ హిట్టర్‌గా పరుగుల వరద పారిస్తున్నాడు. పృథ్వీషా, శిఖర్ ధావన్‌ను తలపించేలా ఇతడి బ్యాటింగ్ శైలి ఉంటుంది. స్క్వేర్ డ్రైవ్, డీప్ మిడ్-వికెట్‌పై పుల్, క్లాసిక్ కవర్ డ్రైవ్ వంటి షాట్లు ఇతడి అమ్ముల పొదిలో అస్త్రాలుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా-19 టీమ్ మీద టెస్టులో 62 బంతుల్లోనే 104 పరుగులు సాధించాడు. ఆ విభాగంలో రెండో అతివేగవంతమైన టెస్ట్ సెంచరీ బాదిన యువ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2024లో 42 బంతుల్లోనే 71 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో భారత్ తరఫున అతి పిన్నవయసులో లిస్ట్ ఎ క్రికెట్‌లో అర్ధశతకం బాదిన క్రికెటర్‌గా రికార్డు తన సొంతం చేసుకున్నాడు. వైభవ్‌కు బౌలింగ్ చేసే నైపుణ్యమూ ఉంది. లెఫ్ట్ ఆర్మ్ లెగ్ స్పిన్ వేయగలడు.

### సచిన్, యువరాజ్ సింగ్ రికార్డు బ్రేక్...

వైభవ్ సూర్యవంశీ కేవలం 12 ఏళ్ల వయసులో బిహార్ తరఫున రంజీల్లో అరంగేట్రం చేశాడు. దేశవాళీ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో అతిపిన్న వయస్కులైన అరంగేట్ర ఆటగాళ్ల జాబితాలో సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ రికార్డును బ్రేక్ చేసి వార్తల్లో నిలిచాడు. 2024లో ముంబయి, ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన రెండు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 31 పరుగులు చేశాడు. రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడానికి ముందే, సూర్యవంశీ ఇండియా బి అండర్-19 జట్టు తరఫున క్వాడ్రాంగులర్ అండర్-19 సిరీస్‌లో ఆడాడు. అక్కడ ఆరు ఇన్నింగ్స్‌ల్లో 177 పరుగులు సాధించాడు. వాటిలో రెండు అర్ధశతకాలున్నాయి. అలాగే వినూ మన్కడ్ ట్రోఫీలోనూ చక్కగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 78.60 సగటుతో 393 రన్స్ చేశాడు. అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

### రాజస్థాన్ రాయల్స్ దూరదృష్టి...

యశస్వి జైస్వాల్, సంజుశాంసన్ లాంటి అద్భుత ఓపెనర్లు, అనుభవజ్ఞులైన మిడిలార్డర్ ఉన్న రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో వైభవ్‌కు ఈ సీజన్‌లో వెంటనే ఆడే అవకాశం రాకపోవచ్చు. ఇప్పటికిప్పుడు ప్లేయింగ్ ఎ లెవన్‌లో చోటు దక్కకున్నా... రానున్న రోజుల్లో వైభవ్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రావొచ్చు. వైభవ్‌లాంటి దూకుడైన, అద్భుతమైన ప్లేయర్‌ను రాజస్థాన్ రాయల్స్ చాలా ముందుచూపుతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా వేలంలో దక్కించుకుంది అని చెప్పుకోవచ్చు. ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో ఈ టీనేజర్ మరింత నైపుణ్యాన్ని సాధించి, తన టెక్నిక్‌ను ఇంకా మెరుగుపర్చుకుని మేటి క్రికెటర్‌గా ఎదిగే అద్భుత అవకాశం ఉంది. ఇది తన క్రీడా భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుంది. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే దేశవాళీ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. అండర్ -19లోనూ తనేంటో నిరూపించుకున్నాడు. బ్యాటింగ్‌లో నిలకడగా ఇదే ఫామ్, దూకుడు కొనసాగిస్తే రానున్న రోజుల్లో టీమ్‌ఇండియాలో సంచలన బ్యాటర్‌గా ఎదిగే అవకాశం ఉంది.

# ఛాంపియన్స్ ట్రోఫీతో పాకిస్థాన్‌కు రూ.869 కోట్ల నష్టం




కరాచి: ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిస్తే దేశంలో క్రికెట్‌కు ఊపొస్తుందని పాకిస్థాన్ భావించింది. కానీ పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి నష్టాలే మిగిలాయి. టోర్నీ నిర్వహణతో పీసీబీకి రూ.869 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడగలిగింది. లాహోర్‌లో తన తొలి మ్యాచ్‌లో ఓడిన పాక్.. ఆ తర్వాత దుబాయ్‌లో భారత్ చేతిలో పరాజయం పాలైంది. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. గ్రూప్ దశలోనే పాక్ కథ ముగిసింది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ కోసం రావల్పిండి, లాహోర్, కరాచిలోని స్టేడియాలను పీసీబీ నవీకరించింది.

ఇందుకోసం అనుకున్న బడ్జెట్ కంటే 50 శాతం ఖర్చు ఎక్కువైంది. టోర్నీ నిర్వహణతో భారీ నష్టాలు రావడంతో పీసీబీ ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా జాతీయ టీ20 ఛాంపియన్‌షిప్‌లో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును 90 శాతం తగ్గించింది. ఆటగాళ్లకు 5-స్టార్ సౌకర్యాలు ఇవ్వకుండా.. హాస్టల్స్‌లో బస ఏర్పాటు చేసింది.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## జీవితంలో అద్భుతం కోసం ఎదురు చూడొద్దు: తమన్నా

**మనమే అద్భుతాన్ని సృష్టించుకోవాలన్న తమన్నా**
**స్నేహితులను కలిసి పార్టీ చేసుకున్న ఫొటోలను షేర్ చేసిన వైనం**
**తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్ చెప్పుకున్నట్టు వార్తలు**

ఇండస్ట్రీలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా మిల్కీ బ్యూటీ తమన్నా క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇటీవలి కాలంలో స్కిన్ షో కు తమన్నా వెనుకాడటం లేదు. 'లస్ట్ స్టోరీ' సిరీస్ లో బోల్డ్ సీన్స్ లో నటించి అందరినీ షాక్ కు గురి చేసింది. మూడేళ్లుగా ప్రేమలో ఉన్న తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్ చెప్పుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. జీవితంలో అద్భుతం కోసం ఎదురు చూడొద్దని... మనమే అద్భుతాన్ని సృష్టించుకోవాలని తమన్నా తెలిపింది. తన స్నేహితులు మనీశ్ మల్హోత్రా, రషా థడానీ, ప్రగ్యా కపూర్ లతో కలిసి పార్టీ చేసుకున్న ఫొటోలను షేర్ చేసింది. బ్రేకప్ బాధ నుంచి బయటకు వచ్చేందుకు తమన్నా ప్రయత్నిస్తోందంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.



## విష్ణుప్రియతో సహా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలకు నోటీసులు

హైదరాబాద్ నగరంలోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్, బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులపై కేసులు నమోదు చేస్తూ ఇటీవల విచారణను ముమ్మరం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలు మంది ప్రముఖులు, సామాజిక మీడియా ప్రభావితులు, మరియు ప్రజా వ్యక్తులు నోటీసులు అందుకున్నారు. ముఖ్యంగా, ప్రముఖ యూట్యూబర్లు, సినీ హీరోలు, రాజకీయ నాయకులు కూడా ఈ కేసులో విచారణకు ఆహ్వానించబడ్డారు.

**బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్?**

హైదరాబాద్‌లో గత కొంతకాలంగా, గేమింగ్ మరియు బెట్టింగ్ యాప్‌లు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ యాప్‌లు సామాజిక మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయబడ్డాయి. ప్రముఖులు వీటిని తమ సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ప్రమోట్ చేస్తూ భారీ పర్యాటకుల, యువతను ఆకర్షించారు. కానీ ఈ తరహా యాప్‌లు నిబంధనలను ఉల్లంఘిస్తూ అనేక న్యాయపరమైన సమస్యలను కలిగించాయి. ముఖ్యంగా, భారత్‌లో జూదం, బెట్టింగ్ కార్యకలాపాలు నిషేధించబడ్డాయి, అయినప్పటికీ ఈ యాప్‌లు వాటిని నిర్వహించడం దృష్టిలో పెట్టుకుని అవి పర్యవేక్షణకు లోనయ్యాయి.

**పోలీసుల చర్యలు:**

పంజాగుట్ట పోలీసు స్టేషన్, ఈ వ్యవహారంలో ప్రధానంగా ప్రముఖులపై దృష్టి సారించింది. పోలీస్ శాఖ టేస్టీ తేజ, విష్ణుప్రియ వంటి యూట్యూబ్ మరియు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, బిగ్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రమోట్ చేసినందుకు నోటీసులు జారీ చేసింది. వీరితో పాటు మరికొంతమంది కూడా ఈ కేసులో విచారణకు రావాల్సి ఉందిగత కొన్ని వారాలుగా, పోలీసులు బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లకు సంబంధించి పలు వ్యక్తులపై విచారణలు నిర్వహించారు. ఈ కేసులో భాగంగా, 11 మందిపై కేసులు నమోదు చేయబడ్డాయి. పోలీసులు ఈ వ్యాపారాన్ని ప్రోత్సహించే వ్యక్తులపై కేసు నమోదు చేసినప్పటికీ, వారి చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.ఈ కేసులో పోలీసులు ప్రత్యేకంగా ధ్యాస పెట్టిన అంశం, యువతపై దుష్ప్రభావం చూపడం. బ్యాక్ డ్రాప్‌లో ఈ యాప్‌లు యువతను నేరపూరితమైన కార్యకలాపాలకు ప్రేరేపించడం, వారి ఆర్థిక భవిష్యత్తుకు హానికరంగా మారడం వంటి అంశాలు కూడా గుర్తించబడ్డాయి.



## లండన్‌లో చిరంజీవికి అభిమానుల ఘన స్వాగతం

లండన్ : మెగాస్టార్ చిరంజీవి లండన్‌కు చేరుకున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ హౌస్ ఆఫ్ కామన్స్ %-% యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించనున్న సంగతి తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించనుంది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో మార్చి 19న ఈ సన్మాన కార్యక్రమం జరగనుంది. దీనికోసం చిరంజీవి లండన్ చేరుకున్నారు. లండన్‌లో చిరంజీవిని చూడటానికి అభిమానులు భారీగా తరలివచ్చారు. 'వెల్‌కమ్ అన్నయ్యా' అంటూ ఫ్లెక్సీలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. చిరంజీవి వారితో కలిసి ఫొటోలు దిగారు. ప్రస్తుతం ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## ఓటీటీలోకి రానున్న 'డ్రాగన్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

**రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ - ఓటీటీలో ఎప్పటి నుంచి స్ట్రీమింగ్?**

ఇటీవల విడుదలైన డబ్బింగ్ చిత్రాల్లో తెలుగు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్న చిత్రం రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్. లవర్స్ డే సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేటర్లలో మంచి స్పందన పొందింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల కోసం సిద్ధమవుతోంది. మార్చి 21 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. థ్రిల్లింగ్ కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా ఓటీటీలో ఎలా స్పందన తెచ్చుకుంటుందో చూడాలి. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్‌పై కొంతకాలంగా రకరకాల వార్తలు వస్తున్నాయి. అయితే నెట్‌ఫ్లిక్స్ తాజాగా అధికారికంగా ప్రకటించింది. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మార్చి 21 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆస్వాదించవచ్చు.




**ప్రదీప్ రంగనాథన్ మరో హిట్**

ప్రదీప్ రంగనాథన్ గతంలో లవ్ టుడే చిత్రంతో తెలుగులోనూ హిట్ అందుకున్నాడు. ఇప్పుడు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ రూపంలో మరో విజయవంతమైన సినిమాను అందించాడు.

**సినిమా కథాసారం**

స్కూల్ టాపర్ అయిన రాఘవన్ (ప్రదీప్ రంగనాథన్) ప్లస్ 2 పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధిస్తాడు. అనంతరం తన ప్రేమను వ్యక్తపరచినప్పటికీ, ఆ అమ్మాయి మాత్రం 'బ్యాడ్ బాయ్స్' అంటే ఇష్టమని చెబుతుంది. దీంతో రాఘవన్ తనను తాను మార్పు చేసుకుంటాడు.

**డ్రాగన్‌గా మారిన రాఘవన్**

ఇంజనీరింగ్ కాలేజీలో చేరిన రాఘవన్ డ్రాగన్‌గా మారిపోతాడు. అక్కడ కీర్తి (అనుపమ పరమేశ్వరన్) అతనిపై ప్రేమ పెంచుకుంటుంది. అయితే కాలేజీలో తన నిర్లక్ష్యం వల్ల 48 సబ్జెక్టుల్లో బ్యాక్‌లాగ్స్ వస్తాయి. ప్రిన్సిపాల్ (మిస్కిన్) అతనికి ఓ అవకాశం ఇస్తాడు. కానీ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక కాలేజీ నుంచి సస్పెండ్ అవుతాడు.


**పెళ్లికి ముందు ఎదురైన షాక్**

రెండేళ్లు ఇంట్లో ఉన్న తల్లిదండ్రులను మోసం చేస్తూ కాలం గడిపిన డ్రాగన్ ఫేక్ సర్టిఫికేట్‌తో ఉద్యోగం పొందతాడు. అయితే తన లవర్ కీర్తి అతనిని ఫెయిల్యూర్ అని తిడుతూ, తనకు వచ్చిన సంబంధానికి ఓకే చెబుతుంది. బ్రేకప్ బాధలో ఉన్న డ్రాగన్ ఓ ఉద్యోగాన్ని పొందిన తర్వాత నిజమైన టాలెంట్‌తో ఎదుగుతూ వస్తాడు.

## మహేశ్ బాబు ఔదార్యం..

**ఉచితంగా 4,500 హార్ట్ ఆపరేషన్స్ పూర్తి.. ప్రకటించిన ఆంధ్రా హాస్పిటల్స్!**

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు సూపర్ స్టార్ మహేశ్ బాబు ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తోన్న విషయం తెలిసిందే. మహేశ్ బాబు ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అయితే, ఈ సంఖ్య సోమవారంతో 4,500 దాటినట్లు ఆంధ్రా హాస్పిటల్స్ ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఘట్టమనేని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు. తమ అభిమాన హీరో చేస్తున్న సమాజ సేవ పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అటు మహేశ్ బాబు అర్ధాంగి నమ్రతా శిరోద్కర్ ఏపీలో మదర్స్ మిల్క్ బ్యాంక్‌తో పాటు బాలికలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ టీకాను అందించే కార్యక్రమాన్ని తాజాగా ప్రారంభించారు. మహేశ్ బాబు ఫౌండేషన్ పిల్లల హార్ట్ ఆపరేషన్లను కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.








TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339